● అన్నదాతా.. ఆశీర్వదించు



ఖమ్మం నగరంలోని హోల్‌సేల్ కూరగాయాల మార్కెట్‌లో రైతులను ఓట్లు అభ్యర్థిస్తున్న ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్

● తండ్రి గెలుపు కోసం తనయుల తపన..



తల్లాడ మండలంలో రైతన్నను బాబాయ్ మా నాన్నకు ఓటు వేయండి అంటూ దండం పెట్టి వేడుకుంటున్న సండ్ర కుమారులు

● అక్కా.. ఇదిగో కారు గుర్తు.. యాదుంచుకో



పినపాక మండలం రెడ్డిగూడెంలో ఇంటింటి ప్రచారంలో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు

# మీ వెంటే మేము..

## నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు బ్రహ్మరథం

## ప్రచారాన్ని ఉరకలెత్తిస్తున్న అభ్యర్థుల కుటుంబ సభ్యులు

## ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని శ్రేణుల అభ్యర్థన

**నియోజకవర్గాల్లోని పట్టణాలు, పల్లెలు, వార్డుల్లో** ఎన్నికల ప్రచారానికి వెళ్లిన బీఆర్ఎస్ అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. రోడ్‌షోలు, ఆత్మీయ సభలు, సమావేశాల్లో అభ్యర్థులకు బొట్టు పెట్టి ఆశీర్వదిస్తూ.. స్వాగతం పలుకుతున్నారు. 'మేమున్నామంటూ.. మా ఓటు కారు గుర్తుకే వేస్తామంటూ' ప్రజలు నినదిస్తూ మరీ ప్రచారంలో కాలు కదుపుతున్నారు. బుధవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ అభ్యర్థులతో పాటు వారి కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ ప్రగతిని వివరించారు. మ్యానిఫెస్టోలోని అంశాల గురించి ఓటర్లకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. తల్లాడ మండలంలో సండ్ర గెలుపు కోసం తనయులు ప్రచారం చేశారు. మధిర పట్టణంలో కమల్‌రాజును గెలిపించాలంటూ అతని కుమార్తె అభిజ్ఞ, పాలేరులో కందాళ ను మరోసారి ఆశీర్వదించండి అంటూ ఆయన కుమార్తెలు దీప్తి, దీపికలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వనమా గెలుపును ఆకాంక్షిస్తూ ఆయన మనుమరాళ్లు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

*-ఖమ్మం, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

● చెల్లెమ్మా.. ఓటు నాకే వేయాలమ్మ..



ఇల్లెందు పట్టణంలో డిగ్రీ విద్యార్థినులతో కరచాలనం చేసి ఓటు అభ్యర్థిస్తున్న ఇల్లెందు అభ్యర్థి బానోత్ హరిప్రియ

● స్వామీ.. మా తాతయ్యను గెలిపించండి..



పాత పాల్వంచలోని ఆంజనేయస్వామి ఆలయంలో తాతయ్య వనమా వెంకటేశ్వరరావును గెలిపించు స్వామీ అంటూ మనుమరాళ్లు పూజలు

● తండ్రి కోసం తనయ ప్రచారం..



మధిరలో ఇంటింటి ప్రచారంలో తండ్రి కమల్‌రాజుకు ఓటు వేయాలని కోరుతున్న కుమార్తె అభిజ్ఞ

● అక్కా.. అవ్వా.. నాన్నను మరోసారి దీవించండి..



కూసుమంచి, తిరుమలాయపాలెం మండలాల్లో తండ్రి కందాళ గెలుపు కోసం కుమార్తెలు దీప్తి, దీపిక ఇంటింటి ప్రచారం

● గరం గరం చాయ్.. తాగండి.. ఓటేయండి



వెంకటాపురం మండలంలో ఇంటింటి ప్రచారంలో టీ స్టాల్‌లో టీ పోస్తున్న భద్రాచలం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు

● మదనన్నా.. విజయ తిలకం దిద్దుతున్నా..



వైరా మండలంలో ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్‌కు బొట్టు పెట్టి ఆశీర్వదిస్తున్న మహిళ

● సండ్రన్నా.. మళ్లీ విజయం మీదే..



వేంసూరు మండలం దుద్దెపూడిలో ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి సండ్రకు తిలకం దిద్దుతున్న మహిళ